క్లుప్తంగా

చెక్కు అందజేత



వెంకటాపురం(కె): మండల పరిధిలోని బెస్తగూడెం గామానికి చెందిన అమల ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. అమల బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొంది ఉడటంతో ఆమెకు పార్టీ నుంచి రూ.2లక్షల ఇన్సురేన్స్ చెక్కు మంజూరైంది. ఈ చెక్కును బాధిత కుటుంబానికి జెడ్పీటీసీ రమణ శుక్రవారం అందజేశారు.

వింత మేకపిల్ల జననం



కన్నాయిగూడెం: మండలంలోని బుట్టాయి గూడెంలో వింత మేక జన్మించింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రాములు అనే మేకల యాజమానికి చెందిన మేకకు ఒక తలకాయతో ఎనిమిది కాళ్లు, నాలుగు చెవులత మేకపిల్ల జన్మించింది. కాగా, పుట్టిన కొద్ది గంటలల్లోనే మృతి చెందినట్లు తెలిపారు.

పెద్దమ్మతల్లి ఆశీస్సులు ఉండాలి


భూపాలపల్లి రూరల్: పెద్దమ్మ తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజందరికీ ఉండాలని మున్సిపల్ చైర్పర్సన్ సెగ్గం వెంకటరాణి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కాసీంపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి గుడి వద్ద శుక్రవారం బోరు పనులను ప్రారంభించి మాట్లాడారు. ముదిరాజ్ల కొరిక మేరకు గుడి వద్ద ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ఆదేశానుశారం, వైస్ చైర్మన్ హరిబాబు చొరవతో బోరు పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జంగేడు పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్కమార్యాదవ్, కౌన్సిలర్ మంగలిపల్లి తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు పులి వేణుగోపాల్గౌడ్, వార్డు అధ్యక్షుడు మేనం రాజేందర్, గండి శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం నాయకులు సొప్పరి గట్టయ్య, జోరు సుధాకర్, జోరు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్షిప్ విడుదల చేయాలని ధర్నా



భూపాలపల్లి రూరల్: విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ను వెంటనే విడుదల చేయాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు శశికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బీజేవైఎం ఆధ్వర్యంలో శుక్రవారం అంబేడ్కర్ సెంటర్లో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు కన్నం యుగేందర్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ అందించలేని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెన్నంపల్లి పాపయ్య, రంజిత్, మధుకర్, రాకేష్, సాయి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



మహాముత్తారం: మండలంలోని ములుగుపల్లి గ్రామానికి చెందిన మహ్మద్ జానిఖాన్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకుడు తెలంగాణ వెంకటేశ్వర్రావు శుక్రవారం పరామర్శించి 50 కేజీల బియ్యం, 3వేలు నగదు అందజేశారు. అదేవిధంగా కాటారం డీఎస్పీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ అశోక్ బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహింపల్లి ఉపసర్పంచ్ శేఖర్ బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

కమిటీ ఎన్నిక

భూపాలపల్లి రూరల్: జిల్లా మహేంద్ర (మేదరి) యువజన సంఘం కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గైని రమేశ్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీని ప్రకటించారు. యువజనసంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎకుల సాగర్, ప్రధాన కార్యదర్శిగా చిలువేరు శ్రీధర్లతో పాటు ఇతర సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను సన్మానించారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిపృథ్వీ, నాయకులు లక్ష్మయ్య, పిల్లి రాయలింగు, పాడి రాజయ్య పలు మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాలివ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న బాబురావు

వాజేడు: పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎంపీ మిడియం బాబురావు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన ఆదివాసీ గిరిజన సంఘం మహాసభలో ఆయన పాలొని మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల హక్కులను హరిస్తుండటంతో ఆదివాసీలు అస్తిత్వం కోల్పోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాల కాలంగా పోడు భూములను సాగు చేసుకుంటున్న ఆదివాసీలకు పట్టాలిస్తామని రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేసిన మోడి కుంట ప్రాజెక్టును ప్రస్తుత ప్రభుత్వం నిర్మించి రైతులను ఆదుకోవాలని కోరారు. మండల కేంద్రం నుంచి టేకులగూడెం గ్రామం వరకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీని డిమాండ్ చేశారు. కోటేశ్వరావు, లక్ష్మయ్య, దామోదర్, కృష్ణ బాబు, సొమ్మ, రమాదేవి ఉన్నారు.

గ్రామాల్లో రెవెన్యూ సదస్సు



వాజేడు: దరఖాస్తులు స్వీకరిసున్న అధికారులు

వాజేడు: ధరణి సమస్యలపై మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో కలెక్టర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతుల నుంచి దరఖాస్తులను తీసుకున్నారు. ఈ సదస్సును తహసీల్దార్ లక్ష్మణ్, ఆర్ఐ కాటరాజు, సర్పంచ్ బుల్లేశ్వరావు ఉన్నారు.

వెంకటాపురం(కె): మండల పరిధిలోని వీరభద్రవరం గ్రామంలో శుక్రవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల వద్ద నుంచి భూములకు సంబంధించిన సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సమ్మక్క, తహసీల్దార్ అంటి నాగరాజు తదితరులు ఉన్నారు.



వెంకటాపురం(కె)లో..

బాధిత కుటుంబాలకు పరామర్శ



వెంకటాపురం(ఎం): నివాళులర్పిస్తున్న తస్లీమా



ఏటూరునాగారం: రొయ్యూర్లో..

వెంకటాపురం(ఎం): మండల కేంద్రానికి చెందిన గడ్డమీది సర్సయ్య అనారోగ్యంతో ఇటీవ మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని ములుగు, భూపాలపల్లి జిల్లా సబ్రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ పరామర్శించి, మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

ఏటూరునాగారం: మండలంలోని రొయ్యూర్ గ్రామానికి చెందిన చామర్తి సత్యం(62) అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు శుక్రవారం పరామర్శించారు. ఆయన వెంట పోషయ్య, విజయ్కుమార్, శ్రీనివాస్, మధుబాబు, వెంకటేష్, హరీష్, దుర్గం అర్జున్ పాల్గొన్నారు.

ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలి

గణపురం: అధికారులు సమష్టిగా పనిచేసి మండలాన్ని జిల్లాలోనే ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కావటి రజిత అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలానికి చెందిన ఆయా శాఖల అధికారులు మూడు నెలలుగా నిర్వహించిన పనులపై ప్రగతి నివేదికలను తెలుపగా, ప్రజాప్రతినిధులు గ్రామాల్లో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే ముందు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అధికారులు ఏ మాత్రం నిర్లక్ష్యం వహించకుండా ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజల వద్దకు చేరేలా పని చేయాలని ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గండ్ర పద్మసత్యనారాయణరావు, తహసీల్దార్ సతీష్కుమార్, ఎంపీడీఓ అరుంధతితో పాటు సర్పంచ్లు, ఎంపీటీసీలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం

మల్హర్: మల్హర్ మండలం తాడిచర్ల ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిసాగింది. పూర్తి స్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకాకపోవడంతో నామమాత్రంగా సాగించారు. మండలంలో ఏడుగురు ఎంపీటీసీలుకుగాను ఎంపీపీ, ముగ్గురు ఎంపీటీసీలు, మండల కోప్షన్ సభ్యుడు, కొంత మంది అధికారులు మాత్రమే హాజరైయ్యారు. అలాగే 15 మంది సర్పంచ్లుకుగాను 10 మంది సర్పంచ్లు హాజరు కాగా సభ ప్రారంభం కాగానే కొంత మంది సర్పంచ్లు వెళ్లి పోయారు. రైతుబంధు 10 ఎకరాల వరకు ఇవ్వడం మంచిదని కొంత మంది సభ్యులు సభా దృష్టికి తీసుకవచ్చారు. అలాగే కస్తూరిబాలో మధ్యాహ్న భోజనంలో జాగ్రత్తలు, గ్రామల్లో తాగునీటి లీకేజీలపై, రుద్రారం గ్రామంలో నీటి కొరత గురించి, పోలింగ్ బూత్లపై, మీసేవ ఏర్పాటుపై సభ్యులు చర్చించారు. సమావేశానికి వచ్చిన ప్రజాప్రతినిధులు, కొంత మంది అధికారుల దుమ్మాకొట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి సమావేశాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. ఎంపీపీ చింతలపల్లి మల్హల్రావు, జెడ్పీటీసీ కొమల, పీఏసీఎస్ చైర్మన్ మల్క ప్రకాష్రావు, ఎంపీడీఓ నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ మల్హల్రావు

రేపు యువజన కళా ఉత్సవ్

భూపాలపల్లి: రాష్ట్ర ప్రభుత్వం-భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఈ నెల 22న హైదరాబాద్లోని నందమూరి తారక రామారావు కళా మందిరం, పబ్లిక్ గార్డెన్, నాంపల్లిలో నిర్వహించనున్న యువజన కళా ఉత్సవ్ వాల్ పోస్టర్ను శుక్రవారం ఆవిష్కరించారు. జిల్లా పౌరసంబధాల అధికారి కార్యాలయంలో డీపీఆర్ఓ శ్రీధర్, జిల్లా గ్రంధాలయ సంస్థ జిల్లా చైర్మన్ బుర్ర రమేశ్ వాల్పోస్టర్లను ఆవిష్కరించారు. మొదటిసారి ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవ సంస్థ యువ రచయితలను ప్రోత్సహిస్తూ ఈ వేదికను ఏర్పాటు చేయడం అభినందనీయమని వారు కొనియాడారు. శ్రీ శ్రీ కళావేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు భేతి సునీల్యాదవ్ ఉన్నారు.

సన్మానం



విద్యార్థిని, మాస్టర్ను సన్మానిస్తున్న నాయకులు

వాజేడు: తైక్వాండోలో జాతీయ స్థాయిలో రజత పతకం సాధించిన మండల పరిధిలోని పేరూరుకు చెందిన టింగ ధర్మతేజను, మాస్టర్ ఇరుప బాలాజిని శుక్రవారం ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో టింగ బుచ్చయ్య, సురేష్, గొంది కామేశ్, నర్సింహరావు, హరినాథ్, రవిబాబు, కిరణ్తో పాటు తదితరులు ఉన్నారు.

బీజేపీలో చేరిక



బీజేపీలో చేరిన నాయకులు

ఎస్ఎస్తాడ్వాయి: తాడ్వాయి మండలం వెంగళపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం బీజేపీలో చేరారు. మాజీ వార్డు సభ్యుడు అలెం విజయ, సీనియర్ నాయకులు అలేం రమేష్ జవ్వంగి సురేశ్ దనసరి రవీన్ భూక్య భాస్కర్ చింత కాశినాధం కొట్టెం చుక్కమ్మ ఈక తిరుపతి సోయం సతీష్ లావుడ్య వినోద్లతోపాటు 30 మంది సభ్యులు బీజేపీ అధ్యక్షుడు మల్లెల రాంబాబు ఆధ్వర్యంలో చేరినట్లు ఆ పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర నాయకుడు తాటి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగా హనుమంత రెడ్డి, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దల రఘు, గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఈక జగ్గారావు, జిల్లా నాయకులు సయ్యద్ నాగుల్ మీరా పాల్గొన్నారు.

గంజాయి కలకలం!

వెంకటాపురం(కె): మండల కేంద్రంలో గంజాయి విక్రయాలు కలకలం సృష్టిస్తున్నాయి. మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్లో ఒక బేకరి వద్ద శుక్రవారం కొందరు వ్యక్తులు గంజాయిని విక్రయిస్తున్నట్లు పోలీసులకు గ్రామస్తులు సమాచారం అందించారు. కాగా, విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన ప్రాంతానికి తనిఖీలు చేయగా బ్యాగ్ లభ్యమైయ్యిందని అందులో కొంత ఎండు గంజాయి లభ్యమైయినట్లు తెలిసింది. విషయంపై ఒకరిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నట్లు సమాచారం.

దరఖాస్తు చేసుకోవాలి

ములుగు రూరల్: మోడల్ స్కూల్లో నూతన అడ్మిషన్ల కోసం విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని మండలంలోని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.శోభారాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023–24 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతిలో 100 సీట్లు, మిగతా తరగతులలో ఉన్న ఖాళీ సీట్ల భర్తికి విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. నేటి నుంచి ఫిబ్రవరి 15వ తేదీ వరకు చివరి తేదీ అని ఆసక్తి కలిగిన విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ములుగు మండలంలోని విద్యార్థులకు మాత్రమే అవకాశం ఉందని, పూర్తి వివరాల కోసం పాఠశాలలో సంప్రదించాలని సూచించారు.

తిప్పాపురంలో కంటి వెలుగు శిబిరం

వెంకటాపురం(కె): మండల పరిధిలోని తిప్పాపురం గామంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం జెడ్పీటీసీ పాయం రమణ, సర్పంచ్ సత్యం, తహసీల్దార్ అంటి నాగరాజు, ఎంపీడీఓ అడ్డూరి బాబు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి ఏరియా సింగరేణి ఎస్సీ, ఎస్టీ యూనియన్ క్యాలెండర్ను ఏరియా జీఎం శ్రీనివాసరావు శుక్రవారం ఆవిష్కరించారు. జనరల్ మేనేజర్ కార్యాలయంలో యూనియన్ నాయకులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి జీఎం ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా బ్రాంచీ ఉపాధ్యక్షుడు బందెల చందర్రావు, నాయకులు నాగేశ్వర్రావు, ఎంవీ రావు, వెంకటయ్య, చంద్రశేఖర్, కుమారస్వామి, కృష్ణస్వామి పాల్గొన్నారు.

గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న తోట మల్లికార్జున్

ఏటూరునాగారం: జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రసాద్ అధ్యక్షతన జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జునరావు మాట్లాడుతూజ.. నియోజకవర్గ వ్యాప్తంగా కమిటీలు ఏర్పాటు చేసి ప్రతి మండలానికి ఒక ఇన్చార్జ్ను నియామించాలన్నారు. విద్యార్థి సంఘ, యువజన సంఘ, బూత్ కమిటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. పార్టీ సభ్యత్వం పునరుద్ధరించాలని, అలాగే కొత్తవారిని పార్టీ సభ్యులుగా చేర్పించాలని, జనవరి నెలలో సదస్సులు సెమినార్లు నిర్వహించాలని తెలిపారు. రాజకీయ శిక్షణ తరగతులు, శాఖ కార్యదర్శుల వర్క్షాపులు నిర్వహించాలన్నారు. జిల్లాలో పార్టీ కార్యాలయం ఏర్పాటు, మండలాలలో మండల ఆఫీస్ల ఏర్పాటుపై దృష్టి సారించాలన్నారు. ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ఉద్యమించాలన్నారు. సీపీఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు నేలబోయిన రవీందర్, ముత్తయ్య, నాసర్, సాగర్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులను అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాయలంలో శుక్రవారం కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని 8 మంది లబ్దిదారులకు జెడ్పీటీసీ పాయం రమణ, పీఏసీఎస్ చైర్మన్ చిడెం మోహనరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యకరమంలో ఎంపీటీసీలు కొండపర్తి సీతాదేవి, గార్లపాటి రవి, సర్పంచ్ చిడెం యామిలి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంపా రాంబాబు, తహసీల్దార్ నాగరాజు ఉన్నారు.

యాత్రకు ముగ్గురి నియామకం

ఏటూరునాగారం: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్రెడ్డి చేపట్టబోయే హత్ సే హత్ జోడో యాత్రకు ఇన్చార్జ్లుగా మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్పార్టీ బ్లాక్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఆయూబ్, గుడ్ల దేవేందర్ ఎంపికైనట్లు మండల పార్టీ అధ్యక్షుడు రఘు తెలిపారు. దీంతో శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వారిని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. సందర్భంగా రఘు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల కష్టాలను తీర్చడానికి రేవంత్రెడ్డి చేపట్టబోయే యాత్రను విజయవంతం చేయాలన్నారు. మండలం నుంచి ముగ్గురు ఎంపికకావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు ఖలీల్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి, నాయకులు ముక్కెర లాలయ, సులేమాన్, సరికొప్పుల శ్రీనివాస్, గౌస్, సర్వ అక్షిత్, సోదారి రామయ్య, బండారు లక్కీ, ముస్తఫా, తాళ్లపల్లి నరేందర్, గడ్డం మహేష్, సాధన పెల్లి లక్ష్మయ్య, మామిడి రాంబాబు, ఉమ్మనేని రమేష్, సునార్కని శ్రీనివాస్, నెగరికంటి ముతేష్, పడిదల హనుమంతు, పాగ నాగరాజు, ఇర్సవడ్ల కిరణ్, దుర్గం అర్జున్, సంపత్, సమ్మయ్య పాల్గొన్నారు.



వెంకన్నను సన్మానిస్తున్న ఖలీల్

ప్రాజెక్టు పేరుతో ప్రజాధనం వృథా

మహాముత్తారం: కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కోట్లాది రూపాయలను సీఎం కేసీఆర్ వృథా చేశాడని ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మండలంలోని నర్సింగాపూర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో ఒక్క ఎకరాకు కూడా నిరందించని ప్రాజెక్ట్ ఉండి ఏం ప్రయోజనం అన్నారు. 57 సంవత్సరాలకు పెన్షన్ అందిస్తామని గొప్పలు చెప్పిన కేసీఆర్ వాటిని అమలుచేయడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి మేలు చేయని ముఖ్యమంత్రి కేసీఆర్ దేశానికి ఎం మేలు చేస్తారని విమర్శించారు. టీఆర్ఎస్ను బీఆర్ఎస్గా ఎవరి ప్రయోజనాల కోసం మార్చారో అర్థమవుతుందన్నారు. దాని వలన బీజేపీ ప్రభుత్వానికి మేలు జరిగే విధంగా ఉదన్నారు. అంతకుముందు మండలంలోని గండికామారం, పీకుడుపల్లి, బోర్లగూడెం, చింతలపల్లి, గొల్లపల్లి గ్రామాల్లో వివిధ కారణాలతో మృతిచెందిన బానయ్య, లాల్యానాయక్, లచ్చయ్య కుటుంబాలను పరామర్శించారు. అనంతరం బోర్లగూడెం గ్రామ సమీపంలోని దేవాదూల పైప్లైన్ ద్వారా బోర్లగూడెం టేకుల చెరువు, పెగడపల్లి చెరువు,పోషంపల్లి ఎర్రకుంటలోకి యాసంగి పంటకు నీరందించేందుకు దేవాదూల ఇంటెక్ అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేయించారు. ఎంపీపీ సుభద్ర, జెడ్పీటీసీ లింగమల్ల శారద, పీసీసీ మెంబర్ బెల్లంకొండ కిష్టయ్య ఉన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీధర్బాబు

వినియోగదారులపై భారం సరికాదు

భూపాలపల్లి అర్బన్: ప్రతి నెలా ఇంధన సర్దుబాటు పేరుతో విద్యుత్ వినియోగదారులపై భారం మోపడం సరికాదని, వెంటనే సర్దుబాటు చార్జీలను ఉపసంహరించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి నెలా ఇంధన సర్దుబాటు చార్జీలను పెంచుకోవచ్చని, ఈ పెంపుదలకు రెగ్యులరేటరీ కమిషన్ అనుమతులు అవసరం లేదని తెలుపుతూ డిస్ట్రిబ్యూటరీ కమిటీ(డిస్కాంలు)లకు విద్యుత్ నియంత్రణ మండలి స్వేచ్ఛ కల్పించడంపై సీపీఎం పార్టీ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నదన్నారు. 2018 నుంచి 2022 వరకు రెగ్యులేటరీ కమీషన్ టారీఫ్ నిర్ణయించలేదని, డిస్కాంలు ఎలాంటి టారీఫ్ ప్రతిపాదనలు ఇవ్వలేదన్నారు. ఈ నాలుగేళ్ల బాకీలు రూ.33వేల కోట్ల వసూళ్లకు 2022–23లో టారీఫ్ ప్రతిపాదనలో ఎలాంటి సూచనలు ఇవ్వలేదన్నారు. రెగ్యులేటరీ కమిషన్ అనుమతి లేకుండానే డిస్కాంలు గత సంవత్సరం ×డెవలప్మెంట్ ఛార్జీల్లు పేరుతో విద్యుత్ వినియోగదారులపై భారాలు వేసి వేల కోట్ల రూపాయలను అక్రమంగా వసూలు చేసినట్లు ఆరోపించారు. రానున్న ఫిబ్రవరిలో విద్యుత్ ఛార్జీల పెంపుపై బహిరంగ విచారణ ఉన్నందున, జనవరి 30లోపు విద్యుత్ ఛార్జీల పెంపుపై డిస్కాంల ప్రతిపాదనలపై అభ్యంతరాలను తెలియజేయాలని రెగ్యులేటరీ కమిషన్ ప్రకటించిందన్నారు. అనేకమంది అభ్యంతరాలు కూడా తెలియజేస్తున్నారని, ఫిబ్రవరిలో జరిగే బహిరంగ విచారణలో టారీఫ్లు నిర్ణయించే వరకు వినియోగదారుల నుంచి ఎలాంటి అదనపు ఛార్జీలు వసూలు చేయరాదన్నారు. కంపేటి రాజయ్య, రమేష్, రాజేందర్ పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి ఏరియాలో రేపు (ఆదివారం) తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) కార్యాలయ భవన ప్రారంబోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూనియన్ యువ నాయకులు పిలుపునిచ్చారు. యూనియన్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరల సమావేశంలో సీనియర్ యువ నాయకుడు రత్నం అవినాష్ మాట్లాడుతూ.. ఏరియాలో నూతనంగా నిర్మించిన భవన ప్రారంబోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనియన్ గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరు కానున్నట్లు తెలిపారు. కారుణ్య నియామాకాలు పొందిన యువ కార్మికులు, సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.